తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
12 అక్టోబర్ 2025
Follow :





## ఐదేళ్లలోపు చిన్నారులకు
# పోలియో చుక్కలు
### రంగారెడ్డి, మేడ్చల్‌లో భారీ ఏర్పాట్లు

- 9.45 లక్షల మంది లక్ష్యం
- మూడు రోజులు ఇంటింటికీ పంపిణీ
- అధికారులకు సమన్వయ బాధ్యతలు

**హైదరాబాద్ మహానగరం చుట్టూరా విస్తరించి ఉన్న జిల్లాల పరిధిలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది.. ఉపాధి నిమిత్తం వచ్చే వారి పిల్లల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని రాష్ట్రంలోని ఐదు జిల్లాల పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలోని రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలోని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. ఇందుకోసం రెండు జిల్లాల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు పోలియో చుక్కలు వేయించుకోని వారికి తరువాత మూడు రోజులపాటు ఇంటింటికి వెళ్లి చుక్కలు పంపిణీ చేయనున్నారు.. పోలియో చుక్కల పంపిణీపై ఇప్పటికే పెద్దఎత్తున ప్రచారం చేశారు.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వివిధ శాఖలకు చెందిన అధికారులకు సమన్వయ బాధ్యతలు అప్పగించారు.**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 (జనం సాక్షి) :** రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. రంగారెడ్డి జిల్లాలో 4,20,911 మంది, మేడ్చల్‌లో 5,24,973 మంది చిన్నారులకు చుక్కలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తున్నారు. ఆదివారం (అక్టోబర్ 12) ఒక్క రోజే పోలియో చుక్కలు వేయని చిన్నారుల కోసం 13, 14, 15 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయనున్నారు.

హైదరాబాద్ చుట్టూ విస్తరించి ఉన్న ఈ జిల్లాల్లో ఉపాధి అవకాశాలు గణనీయంగా ఉండటంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వీరి పిల్లల ఆరోగ్య సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే రంగారెడ్డి, మేడ్చల్‌తో పాటు సంగారెడ్డి, హైదరాబాద్, హనుమకొండ జిల్లాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రంగారెడ్డి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 2.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 1.99 లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులు ఉన్నారు. మేడ్చల్‌లో 1,125 పోలియో బూత్‌లు, 31 మొబైల్ టీంలు, 31 పాయింట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కోసం రంగారెడ్డిలో 7,000 మందికి పైగా సిబ్బందిని, మేడ్చల్‌లో 155 రూట్ అధికారులు, 6,204 మంది సూపర్‌వైజర్‌లను నియమించారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి, మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పోలియో చుక్కలు వేయించడంలో చిన్న నిర్లక్ష్యం వల్ల పిల్లలు జీవితాంతం ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడవచ్చని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేశారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించి, అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశారు. తాజాగా పోలియో కేసులు నమోదు కాకపోవడం శుభపరిణామమైనప్పటికీ, భవిష్యత్తులో పిల్లలకు పోలియో రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.



### ప్రకృతి వ్యవసాయం,ఆహార పంటలపై
## రైతులకు అవగాహన

**బొంరాస్ పేట, అక్టోబర్ 11 (జనం సాక్షి):** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ప్రారంభించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన, పప్పు ధాన్యాల స్వాలంబన అనే రెండు పథకాలను బొంరాస్ పేట మండలం తుంకిమేట్ల రైతు వేదిక భవనంలో ఏడీఏ శంకర్ రాథోడ్,ఏవో పోలప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి పలువురు రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ఏడిఏ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ ధన్ ధాన్య కృషి యోజన పథకానికి తెలంగాణ నుండి నారాయణపేట, గద్వాల, జనగామ ,నాగర్ కర్నూల్ జిల్లాలు ఎంపిక కాబడ్డాయన్నారు. దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో పంటల సాగు ఉత్పత్తితో పాటు గ్రామస్థాయిలో పంటల నిలువల సామర్థ్యాన్ని పెంచడము పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయం యాసంగిలో రైతులు సాగుచేసిన వేరుశనగ,వరి, మొక్కజొన్న పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్,ఆయా క్లస్టర్ల ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.



### జగద్గిరిగుట్ట పిఎస్ పరిధిలో వాహనాల
## తనిఖీలు నిర్వహించిన సీఐ

- నేరాలు నియంత్రించేందుకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలి
- గంజాయి సేవిస్తే ఉపేక్షించేది లేదు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 (జనం సాక్షి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ వెంకటేశం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వాహన తనిఖీల నిర్వహించారు. ఈ సందర్భంగా పాపి రెడ్డి నగర్ , ప్రగతి నగర్ తదితర కాలనీలో పర్యటించి ఆయా కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతో మాట్లాడారు. నేరాల నియంత్రణ కోసం కాలనీలలో సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గంజాయి సేవించడం వలన నష్టాలు, నేరాలు తదితర అంశాలపై కాలనీ సభ్యులకు అవగాహన కల్పించారు. గంజాయి సేవించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



### హనుమాన్ దేవాలయానికి వాటర్ కూలర్
## అందజేసిన హెూప్ ఫౌండేషన్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** హఫీజ్పేట్ డివిజన్ గంగారం పరిధి హనుమాన్ దేవాల%ఖుఅఆఎఅవ% హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్ కుమార్ వాటర్ కూలర్ అందచేయడం జరిగింది. ఈ మేరకు శనివారం హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్ కుమార్ 51 వేల రూపాయల విలువ గలిగిన వాటర్ కూలర్ ను దేవాలయం అధ్యక్షుడు రాధాకృష్ణ గౌడ్‌కి అందచేసారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు రాధాకృష్ణ గౌడ్‌తో కలిసి కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ గంగారం హనుమాన్ దేవాలయానికి విచ్చేసే భక్తులకు నీటి దాహం తీర్చేందుకు కూలర్‌ను అందచేయడం జరిగింద న్నారు. కాగా వాటర్ కూలర్‌ను అందించిన సందర్భాన్ని పురస్కరించుకొని హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్‌కి ఆలయ అధ్యక్షులు రాధాకృష్ణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో విజయ్‌కి ప్రత్యేక ఆశీర్వచనం అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తులసీరామ్, రవి నాయిని, శ్రవణ్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీ బాల్ లో సత్తా చాటిన నందివనపర్తి స్కూల్ విద్యార్థులను శాలవులతో సత్కారం



**యాచారం, అక్టోబర్ 11(జనంసాక్షి):** జోనల్ లెవెల్ వాలీ బాల్ అండర్ 14 లో నందివనపర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2వ స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు, పి ఈ టీ శ్రీనివాస్ కు, ఉపాధ్యాయులతో కలిసి కొంగరి లింగం ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. శాలవాలతో విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర స్థాయి, దేశ స్థాయి క్రీడల్లో సైతం ప్రతిభ కనబర్చాలని వివరించారు. విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జోనల్ లెవెల్ లో జరిగిన ఆటల పోటీలలో వాలిబాల్ అండర్ 14 విభాగం లో 46 టీం లు పోటీపడగా అందులో నందివనపర్తి పాఠశాల విద్యార్థులు 2 స్థానం కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. నందివనపర్తి స్కూల్ విద్యార్థులు ఆనాటి నుంచి చదువులో, గేమ్స్ లో ముందుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు కిషన్ నాయక్, వెంకటేశ్వర్లు, పిఈటీ శ్రీనివాస్, రమేష్ గ్రామస్తులు కొండాపురం శివ కుమార్, పంది దశరథ పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో సమాచార హక్కు చట్టం పై అవగాహన



**శామీర్ పేట్ (జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం రోజు సమాచార హక్కుచట్టం 2005 పై పట్టణ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి వివరి స్తూ ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శక పాలన కోసం ఈ చట్టాన్ని తీసుకు రావటం జరిగిందని ప్రభుత్వ కార్యాలయము నుండి ఏదైనా సమాచారం కావాలంటే 10 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వగలరని పేర్కొన్నారు. గడువులోగా ఇవ్వని చో మొదటి అప్పీలేట్ అథారిటీ కి దరఖాస్తు చేయ్యాలని మొదటి అప్పీలేట్ అథారిటీ సమాచారం ఇస్తారని ఈ గడువు ముగిసినచో రాష్ట్ర సమాచార కమిషన్‌లో అప్పీల్ కి వెళ్ళవచ్చని తెలియజేశారు. ఈ కార్య క్రమములో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ హయత్ నగర్ విద్యార్థులు కబడ్డీ కప్పు కైవసం

హయత్ నగర్, అక్టోబర్ 11 (జనంసాక్షి): ఎస్ జి ఎఫ్ జోనల్ కబడ్డీ టోర్నమెంట్ లో జెడ్ పి హెచ్ ఎస్ హయత్ నగర్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి కప్పును కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఇందిరా, పిడి నిర్మల, ఉపాధ్యాయ బృందం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# అనాధలను ఆదుకోవాల్సిన బాధ్యత మన అందరిది

- అనాధ విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హయత్ నగర్, అక్టోబర్ 11 (జనంసాక్షి):** సమాజం లో కన్నవారిని కోల్పోయి, అయినవారి ఆదరణ లేక అనాధలుగా మారుతున్న చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శనివారం ఆయన తన తండ్రి కీర్తి శేషులు మామిడి రామయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎల్బీనగర్ లోని కొత్తపేటలో గల అనాధ విద్యార్ధి గృహంలో విద్యార్థుల కోసం ఆయన తన తల్లిదండ్రుల పేరిట బియ్యం, మంచినూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులు లేక, అయిన వారి ఆదరణ లేక ఎంతో మంది పిల్లలు అనాధలుగా మారుతున్నారు, కాని తల్లిదండ్రులు ఉన్నప్పటికీ కొందరు పిల్లలను అనాధలను చేస్తున్నారని, ఇది సరైంది కాదని అన్నారు. సమాజం పట్ల సామాజిక సేవా దృక్పథం కలిగిన మార్గం రాజేష్ ఎన్నో ఏళ్లుగా అనాధ విద్యార్థుల కోసం ఆశ్రమం నడుపుతూ, ఎంతో మంది నిరుపేద అనాధ పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతోమంది అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వారికి విద్యనందించి మంచి ప్రయోజకులను చేయడం అభినందనీయమని చెప్పారు. తన తల్లిదండ్రులు కీ.శే మామిడి రామయ్య, రంగమ్మల పేరిట ఏర్పాటు చేసిన ఎంఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం వారి వర్ధంతుల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు ఇతర సందర్భాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో అనాధ పిల్లలు, వృద్దులు, నిరుపేదలకు సేవలు చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని, అందుకే ఇలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, ఎల్బీ నగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఉత్సవాలు,వారంతపు మార్కెట్‌లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...!!

### మోమిన్ పేట్ సీఐ జి వెంకట్

**నవాబుపేట్ అక్టోబర్11 (జనంసాక్షి):** వారాంత మార్కెట్లు, జాతరలు, ఉత్సవాల సమయంలో మొబైల్ దొంగతనాలు జరుగుతున్నాయి. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేమిన్ పేట్ సీఐ జి. వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నవాబ్ మండల ప్రజలు వారాంత మార్కెట్లు,జాతరలు,ఉత్సవాల సమయంలో మొబైల్ దొంగతనాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో దొంగతనానికి గురైన ఫోన్ లోని ఉన్న బాంక్/యూపీఐ ద్వారా డబ్బు స్వాధీనం చేసుకుంటున్నారు. అందుచేత ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అన్నారు. మార్కెట్‌లలో మీ మొబైల్‌ను పై జేబులో పెట్టుకోవద్దు అలాగె ఫోన్ పట్ల దృష్టి పెట్టీ చూసుకొనేలా ఉండడం మంచిదని అన్నారు. ఫోన్ దొంగిలించబడితే వెంటనే మీ దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. మీ సిమ్ మరియు ఎటిఎం బ్లాక్ చేయించండి, ఫోన్ పోయిన మరియు దొంగలించబడిన వెంటనే సిమ్ ను బ్లాక్ చేయించలేకపోతే నిందితులు ఓటీపీ ద్వారా మీ యొక్క ఫోన్ పే,గూగుల్ పే పాస్వర్డు మార్చేసి డబ్బులను ట్రాన్స్ఫర్ చేసుకుంటారు. బ్యాంక్ నీ సంప్రదించి మీ యొక్క బ్యాంక్ యూపీఐ సేవల్ని,లావాదేవీలను నిలిపివేయించండి. లేదా ఫోన్‌లో లాగిన్ అయిన బ్యాంకింగ్, ఇమెయిల్, సోషల్ మీడియా పాస్వర్డ్‌లను వెంటనే మార్చండి. నవాబుపేట్ మండలంలో మార్కెట్, జాతర ప్రాంతాలలో ప్రజాసంక్షేమానికి మరియు నేరాల నివారణకు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,డిఎస్పీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి,ఆదేశాల మేరకు సాధారణ దుస్తుల్లో పోలీసులు, అలాగే యూనిఫార్మ్ ఉన్న పోలీసులు నియమించబడ్డారు. అలాగే మార్కెట్లకు సమీపంలో పోలీస్ పెట్రోల్ మొబైల్,పోలీస్ వాహనం ఉండీ అక్కడ కూడా పోలీసు వారు అందుబాటులో ఉంటారు. మార్కెట్లో మీ యొక్క మొబైల్ దొంగిలించబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా మార్కెట్‌కు సమీపం లోని పోలీసులు దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేయండి. పోలీస్ వారు మీ సమస్యను తక్షణమే స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు .మీ దగ్గర ఫోన్ పోయిన,లేదా సైబర్ మోసానికి గురైన ప్రతి



కేసులో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సహకరిస్తుంది. మీ సమస్యను వెంటనే పోలీస్ లకు తెలియచేసి సహాయాన్ని పొందాలని అన్నారు. ప్రజలు ఇలాంటి మోసపూరిత సంఘటనలు ఎదురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ కు కాల్ చెయ్యండి మరియు ఏ విధమైన సైబర్ సంబంధిత మోసానికి గురి అయినట్లయితే వెంటనే మోమిన్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి రాగలరు అని శ్రీ. జి వెంకట్ మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యం

### ప్రముఖ సైకాలజిస్ట్ రాజు ఆచార్య





**మల్కాజిగిరి,అక్టోబర్ 011 (జనంసాక్షి):** శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమని ప్రముఖ సైకాలజిస్ట్ రాజు ఆచార్య అన్నారు. ప్రపంచ మానసిక వారోత్సవాల సందర్భంగా ఇండియన్ సైకాలజిస్ట్ సొసైటీ తెలంగాణ ఆధ్వర్యంలో ఓల్డ్ నేరెడ్ మెట్ లోని నెస్ట్ రిహాబిలేషన్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ రాజు ఆచార్య, గురు మాధవ్ జి,వాణి రాంజీ, నేరెడ్ మెట్ ఎస్ఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆల్కహాల్, గుట్కా, సిగరెట్, గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించడం వల్ల శరీరంలో కలిగే అనారోగ్యకరమైన మార్పులు మరియు మానసిక సమస్యల గురించి వివరించారు. అయితే, సరైన కౌన్సిలింగ్ చికిత్సల ద్వారా ఈ మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా మాన్పించి, వాటి ద్వారా శరీరంలో కలిగే ప్రతికూల మార్పులను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు. బాధితులు , వారి కుటుంబ సభ్యులు నిపుణులైన సైకాలజిస్టులు, కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఇండియన్ సైకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నెస్ట్ రిహాబిలేషన్ సెంటర్ ఫౌండర్ ఎంఎస్ మూర్తి, డైరెక్టర్ ప్రసూన మాట్లాడుతూ,మానసిక ఆరోగ్యం మరియు వ్యసన విముక్తి కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది, చికిత్స పొందుతున్న వారు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపైపిఎం మోడీ వీడియో కాన్ఫరెన్స్



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** మూడు చింతలపల్లి రైతువేదిక లో కేంద్ర ప్రభుత్వ పథకాల పైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్య క్రమం శనివారం లైవ్ లో నిర్వహించారు. పిఎం ధన్ ధన్య క్రిషి యోజన, మిషన్ ఫర్ ఆత్మ నిర్భర్త ఇన్ పల్సెస్, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, అనిమల్ హస్బెండరీ, ఫిషరీస్, ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ వంటి పథకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర కళ , వెంకట్రామ్ రెడ్డి, జిల్లా ఉద్యాన వన అధికారి ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ అధికారులు, ఉద్యన వన అధికారు లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు అంశాలను తెలుసుకున్నారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ అడ్డుకున్నది బిజేపీ ,బిఆర్ఎస్ పార్టీలే



**తాండూరు అక్టోబర్ 11(జనంసాక్షి):** బిసిలకు 42శాతం రిజర్వేషన్ అడ్డుకున్నది బిజేపీ ,బిఆర్ ఎస్ పార్టీలేనని ఎల్.ఎన్.ఆర్ యువసేన సభ్యులు లొంక నర్సింలు పేర్కొన్నారు.శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎల్.ఎన్.ఆర్ యువసేన సభ్యులు లొంక నర్సింలు మాట్లాడుతూ ఈ రెండు పార్టీలు కేసులో అనుకూలంగా ఇంప్లిట్ అవ్వాలని , లేకపోతే బిజెపి టిఆర్ఎస్ పార్టీలు చరిత్రలో బిసి ద్రోహులుగా మిగిలిపోతారని వేల్లడించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గితే లేదన్నారు.బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో కేసులు వేయించింది బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడిందని, 42 రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. బీసీలెవరూ అధైర్యపడవద్దన్నారు. రిజర్వేషన్లకు ఎవరు అడ్డుపడుతున్నారో రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మైనారిటీ యువతికి చికిత్స కోసం సిఎంఆర్ఎఫ్ (ఎల్ఓసి) సహాయం

**నిజాంపేట్ సెప్టెంబర్ 11(జనంసాక్షి):** ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చిగా గిల్లాపూర్ గ్రామంలో నివసిస్తున్న మైనారిటీ యువతికి ఇటీవల మెదడులో రక్తం గడ్డకట్టి న సమస్య (బ్లడ్ క్లాట్) తలెత్తింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో వైద్యం అందించడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గౌరవనీయ బొంగునూరి కిషోర్ రెడ్డి గారు తక్షణమే స్పందించారు. బాధిత యువతికి సిఎంఆర్ఎఫ్ (ఎల్.ఓ.సి) ద్వారా అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు.సర్జరీ విజయవంతంగా పూర్తయ్యి, యువతి ప్రస్తుతం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవడంతో, గౌ. కిషోర్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె కుటుంబాన్ని ధైర్యం చెప్పడంతో పాటు, ?10,000 ఆర్థిక సహాయం కూడా అందించారు. ప్రజల బాధలో భాగస్వాములవుతున్న ఆయన ఉదారత, సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి , ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ , శ్రీశైలం ముదిరాజ్, దొంతి మహేష్ ముదిరాజ్, క్రిష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ శిల్ప ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభం

- ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించిన వజ్రేష్ యాదవ్





**బోడుప్పల్ (జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని అన్నపూర్ణ కాలనీలో నెలకొల్పిన డాక్టర్ శిల్ప ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్ ను శనివారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ,ఫీర్జాదిగూడ కార్పొరేషన్ మాజి మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ కార్పొరేషన్ మాజి మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌లు ముఖ్య అతిదులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అత్యాధునిక పద్దతిలో సంతానోత్పత్తి చికిత్సలు సమగ్ర మహిళా ఆరోగ్య సంరక్షణకు అంకితమైన నూతన వైద్య కేంద్రాన్ని మన నగరంలో స్థాపించడం శుభపరిణామమని శిల్పాస్ ఐవిఎఫ్ ఫెర్టిలిటీ క్లినిక్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు.డబ్బే పరమాదిగా కాకుండా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవ చేయాలని కోరారు.అనంతరం నిర్వాహకులు డాక్టర్ శిల్ప మాట్లాడుతూ నిస్వార్థమైన అంకితభావం అద్భుతమైన సేవా దృక్పథంతో పనిచేయడానికి ముందుకు వచ్చామని సంతాన భాగ్యం కోసం ఎదురుచూసే కుటుంబాలకు భరోసా ఇస్తూ ఈ క్లినిక్ స్థాపించడం జరిగిందని తెలిపారు. నగరంలోని మహిళల ఆరోగ్యానికి, కుటుంబాల సంపూర్ణ శ్రేయస్సు కోసం పాటుపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజి డిప్యూటీ మేయర్ కుర్ర శివ గౌడ్,మాజి కార్పొరేటర్ నవీన్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి,నిర్వాహకులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడి : హేయమైన చర్యగా ఖండన

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ
- ఈనెల 13న చలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపు



**తలకొండపల్లి అక్టోబర్ 11(జనంసాక్షి):** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి పై దాడి చేయడం హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస మాదిగ,నాయకుల ఆధ్వర్యంలో చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడికి నల్ల జెండాలతో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోతుగంటి కృష్ణ మాదిగ, లలిత జ్యోతయ్య మాదిగ,తుడుం శ్రీనివాస్ మాదిగ, మాట్లాడుతూ..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి,పై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రామకృష్ణ గవాయి,పై దాడి జరగడం అంటే భారత రాజ్యాంగం పై దాడి జరిగినట్లేనని అన్నారు.మతోన్మాద గుండాలు నల్లకోట్లు ధరించి కావాలనే గవాయి,పై దాడికి పాల్పడ్డారని తెలిపారు.తక్షణమే దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్,పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.10 రోజుల పాటు దేశవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.ఈనెల 13,న ఛలో రంగారెడ్డి కలెక్టరేట్,17న తలకొండపల్లి మండల కార్యాలయాల ముట్టడి,22 ,ను హైదరాబాద్,లో ర్యాలీ నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ,జిల్లా కార్యదర్శి కిరణ్ పూలే మాదిగ,సీనియర్ నాయకులు పోతుగంటి మల్లేష్,ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దే రాజు మాదిగ,వి హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నారాయణ మాదిగ,మండల కార్యవర్గం ముదిగొండ సంజీవ,ఎదుల శరత్ చంద్ర, అనిల్,సురేష్,మాజీ అధ్యక్షులు దర్వుల రాజు,జంగయ్య,గ్రామ అధ్యక్షులు గోపాల్,బాలస్వామి,తూర్పు శ్రీను,పోతుగంటి గణేష్,మీసాల మహేష్, ,ప్రహ్లాద్, రమేష్, భీమయ్య,( శీకాంత్, నవీన్, రాజు, భాస్కర్, పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



**హయత్ నగర్, అక్టోబర్ 10 (జనం సాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యాశా ఖ ఆధ్వర్యం లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కళాశాల సాంస్కృతిక విభాగం కో ఆర్డినేటర్, మహిళా సాధికారికత విభాగంకో ఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది ఆధ్వర్యం లోమా నసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో (యు అండ్ మీ ) మీరు నేను సైకాలజీ కన్సల్టేషన్ సర్వీసెస్ డాక్టర్ సుమ, కవిత లు వక్తలు గా పాల్గొని, మాట్లాడుతూ యుక్త వయసులో కారణం లేని కోపం, తీవ్ర ఆందోళన, భయం, ఆకలి లో మార్పు, అందరికీ దూరంగా ఉండడం, జ్ఞాపక శక్తి తగ్గడం వీటిని ఎలా నియంత్రించాలి అనే విషయాల పట్ల విద్యార్థు లకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇందిరా మాట్లాడుతూ విద్యార్థులు మీ లక్ష్యాలను చేధిం చాలని, ఆలోచనలను నియంత్రించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ నాగేంద్ర, డాక్టర్ రమాదేవి, డాక్టర్ గీతా నాయక్ , ఉమారాణి, మమత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## పార్కు అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, అక్టోబర్11(జనంసాక్షి):** అల్వాల్ డివిజన్‌లోని రెడ్డి ఎన్క్లేవ్ కాలనీలో పార్కు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఆధునీకరణలో భాగంగా ఉద్యానవన శాఖ చర్యలు చేపట్టింది. స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పార్కులో బోర్‌వెల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కు అభివృద్ధి ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. ఓపెన్ జిమ్, వాకింగ్ పాత్, గ్రీనరీ వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆర్టికల్చర్ ఇన్‌చార్జ్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు దివాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ప్రదీప్, ప్రశాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు యాదగిరిగౌడ్, సాజిద్ పాల్గొన్నారు.

# క్రీడలు శరీర దారిదానికి ఎంతో దోహదం

- మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్ రెడ్డి
- ముగిసిన క్రీడల పోటీలు బహుమతుల పంపిణీ




**మొయినాబాద్ అక్టోబర్ 11 (జనంసాక్షి) :** క్రీడలు దారుదానికి ఎంతో దోహదపడతాయని తాజా మాజీఎంపిటిసి టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త మాణిక్ రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండల క్రీడల పోటీలు ప్రభుత్వం ద్వారా నిర్వహించిన 69వ క్రీడలను అజిత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించారు రెండో రోజు శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లోని పాల్గొన్న విద్యార్థులలో గెలుపొందిన వారికి పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి క్రీడలకు సహకరించిన దాత తాజా మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్ రెడ్డి పాల్గొని బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర దారుణ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో పాలుపంచుకొని విజ్ఞానంతో పై చదువులకు వెళ్లాలని సూచించారు ప్రతి సంవత్సరం ప్రభుత్వం ద్వారా క్రీడల పోటీలు నిర్వహించడం వస్తుందని అన్నారు మండలంలోని అతిపెద్ద పాఠశాలగా అజిత్ నగర్ విశాలమైన వాతావరణంలో గ్రౌండ్ ఉండడం అన్ని వసతులు కల్పించడంతోపాటు దాతల కృషి ఎంతో అభినందనీయమని మండల విద్యాధికారి మల్లయ్య పేర్కొన్నారు ఈ క్రీడల పోటీలలో మండల స్థాయిలో అన్ని పాఠశాలల నుంచి ప్రభుత్వం ప్రవేటు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరచడం తో పాటు జ్ఞానాన్ని పెంపొందించుకోవడం జరిగిందని తెలిపారు మండల స్థాయిలో గెలిచినవారు జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అజిత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఉపాధ్యాయులు యాదగిరి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు అరుణ్ కుమార్ గౌడ్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైటర్.. అజిత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశా ల నిర్వహించిన మండల క్రీడల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న మాణిక్ రెడ్డి మల్లయ్య తదితరులు.

### ఘనంగా ప్రధానోపాధ్యాయురాలు

# వర్త్య కిష్టమ్మ జన్మదిన వేడుకలు

- కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**తాండూరు అక్టోబర్ 11(జనంసాక్షి):** ఘన ంగా ఉపాధ్యాయురాలు వర్త్య కిష్టమ్మ జన్మది న వేడుకలు శ్రీ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. శనివారం తాం డూర్ పట్టణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ సతీమణి వర్త్య కిష్టమ్మ (టీచర్) జన్మదిన సందర్భంగా శ్రీ ఆదర్శ తులసి నగర్ శ్రీ మాత కట్ట మైసమ్మ ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ తరపున (ఎల్.ఎఫ్ .ఎల్. హెచ్.ఎం. కోకట్)ప్రధానో పాధ్యాయు రాలు వర్త్య కిష్టమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమేను కమిటీ తరపున ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. శ్రీ మాత కట్ట మైసమ్మ ఆశీస్సులు నిరంతరం అమే కుటుంబం పై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి నరేష్, సుధాకర్ మెకానిక్ , నల్ల పాపయ్య, కే నర్సింలు , అంజయ్య , భాస్కర్ రెడ్డి , హనుమంత్ రెడ్డి, సంజీవరెడ్డి , మహేష్ లెక్చంర్, కుమార్తె వర్త్య ప్రశాంతి, అల్లుడు సురేష్, కుమారుడు రవి నాయక్, రుక్మిణి బాయి, రాజు నాయక్, గోరి బాయి పాల్గొన్నారు.

## అల్వాల్‌లో భూమి వివాదం: మామిడి జనార్దన్‌రెడ్డి వివరణ

**తప్పుడు ఆరోపణలు నిరాధారమని స్పష్టం**



**అల్వాల్, అక్టోబర్ 11 (జనంసాక్షి):** అల్వాల లోని సర్వే నంబర్లు 573, 574లో ఉన్న ఐదు ఎకరాల స్థలానికి సంబంధించిన సరిహద్దు వివాదంపై భూ యజమాని మామిడి జనార్దన్ రెడ్డి స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆయన ఖండించారు. 1986 నుంచే తమ కుటుంబానికి ఆ భూమిపై యాజమాన్య హక్కులు ఉన్నాయని, రికార్డులు, కోర్టు తీర్పులు కూడా దీనిని సమర్థిస్తున్నాయని తెలిపారు. తప్పుడు పత్రాలను ఆధారంగా చేసుకుని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని విమర్శించారు. భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, పంచనామా నివేదికలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. మున్సిపల్ నియమ నిబంధనల ప్రకారం నాలా కన్వర్షన్ పూర్తయి పిటి నంబర్లు కూడా కేటాయించబడ్డాయని తెలిపారు. భూమి సరిహద్దు వివాదానికి తెరపడాలంటే అధికారుల పర్యవేక్షణలో రెవెన్యూ సర్వే నిర్వహించేందుకు తాము సిద్ధమని తెలిపారు. నిజమైన యాజమాన్యం ఎవరిదో అప్పుడు స్పష్టమవుతుందని ఆయన అన్నారు.

### మోమిన్ పేట నుండి చీమలదరి

## వరకు రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



**మోమిన్ పేట అక్టోబర్ 11(జనంసాక్షి):** మోమిన్ పేట మండల కేంద్రం నుండి చీమలదరి గ్రామం వరకు గుంతల మయమైన రోడ్డును మరమ్మతు పనులు చేయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం రోడ్డు మరమ్మతు పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మోమిన్ పేట నుండి శంకర్పల్లి వరకు రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి వాహనదారులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు మొదటి విడతగా మోమిన్ పేట నుండి కీమల్ దరి గ్రామం వరకు వరకు మరమ్మత పనులు ప్రారంభమయ్యాయిని అంకెలంచెలుగా మండలంలోని అన్ని రోడ్లను మరమ్మతులు చేయిస్తామని ఆయన తెలిపారు .

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు మన్నే శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సిరాజుద్దీన్ మహంత్ స్వామి మహేందర్ చారి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలి

- తలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు
- కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు.
- ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్,ఎన్నారై ఎర్ర శ్రీనివాస్ రెడ్డి.



**తలకొండపల్లి అక్టోబర్ 11(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు దేవకి గార్డెన్‌లో శనివారం ఫ్రెషర్ డే,ను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు అధ్యక్షతన నిర్వహించిన ఫ్రెషర్ డే కార్యక్రమానికి ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి,ఎన్నారై ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర శ్రీనివాసరెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ..తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కళాశాలలో చదువుతున్న మొదటి బ్యాచ్ కాబట్టి కళాశాల చరిత్రలో నిలిచిపోయే విధంగా మీరు జీవితంలో గొప్ప విజయాలను సాధించాలని సూచించారు. నూతన ప్రభుత్వ కళాశాలకు ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ ద్వారా ఇటీవల సుమారు రూ,5 లక్షలతో ఫర్నిచర్,విద్యార్థులకు డ్రస్సులు,ఫోటో ఐడి కార్డ్స్,నోట్ బుక్స్ అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల నిర్మాణానికి మా ఫౌండేషన్ ద్వారా సహకారాన్ని అందిస్తామని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రణాళికబద్ధంగా చదువుతూ కళాశాలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని పేర్కొన్నారు. అంతకముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చాంప్లా నాయక్,ఆమనగల్ సంఘ సేవకుడు పురంశెట్టి రాము,ఏఎంసీ డైరెక్ట్ అంజయ్య గుప్తా,తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,చీపునుంతల మాజీ సర్పంచ్ రఘుపతి,శ్రీరాములు,కళాశాల సిబ్బంది ఎన్ సి హెచ్ కృష్ణకాంత్,షణ్ముఖ రెడ్డి,సాయి రనిషా,విజయ్ కుమార్, సంతోష్ కుమార్,సంకు పరమేష్,ఎన్ వెంకన్న, ఆర్‌పద్మ, వి.గార్గేయి,విద్యార్థులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుఢ్యనికి దోహదం చేస్తాయి

**రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్**



**రాజేంద్రనగర్, అక్టోబర్11 (జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లా సానికి శరీర ధారుద్యనికి దోహదం చేస్తాయని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. మండల స్థాయి ఎస్జిఎఫ్ అండర్ 14 బాలురు,బాలికలు, అండర్ 17 బాలురు, బాలికలు టోర్నమెంట్స్ 9,10,11 అక్టోబర్ 2025 మూడు రోజులపాటు వాలీబాల్,కబడ్డీ,ఖో ఖో జడ్పిఎచ్ఎస్ శివరాంపల్లి పాఠశాలలో జరిగిన క్రీడల్లో శనివారం 69 వ ఎస్జిఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్స్ విద్యార్థుల క్రీడా ప్రతిభను గుర్తించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహజశక్తి, జట్టు భావన పెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తాయని అన్నారు. పాఠశాలలు క్రీడలను ప్రోత్సహించడం ద్వారా సమగ్ర విద్య సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిఎచ్ఎం భూక్య శ్రీను నాయక్, ఆదర్శ విద్యాలయ చైర్మన్ శ్రవణ్ కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, జోనల్ స్థాయి కార్యదర్శి గాంగ్య నాయక్‌లు పాల్లొని ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థుల ను జోనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. జోనల్ స్థాయి పోటీలు ఆదివారం నుండి జడ్.పి.హెచ్.ఎస్ శివరాంపల్లి లో జరుగుతాయని జోనల్ కార్యదర్శి గాంగ్య నాయక్ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి మండలం లో ని వివిధ సంఘాల నాయకులు పిఆర్టియు అధ్యక్షులు కడుమూరి సుదర్శన్,ఎస్టియు అధ్యక్షులు కామిశెట్టి వెంకటయ్య యుటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి ఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు జనార్దన చారీ, పిడి లు జ్యోతి,రంగా రెడ్డి, బాల స్వామి రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.